క్లుప్తంగా

ఘనంగా దసరా వారాలు



కొత్తూరు: మెట్టూరు బిట్-1లో గ్రామ దేవత ఆలయానికి పత్రి కొమ్మలు తీసుకువస్తున్న రైతులు

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-1 ఆర్అర్ కాలనీ, కుంటిభద్ర, బలద, నివగాం, తదితర గ్రామాల్లో మంగళవారం దసరా వారాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామస్తులు గ్రామ దేవతలకు ఘటాలు, ముర్రాటలతో తిరువీధులు నిర్వహించి చల్లదనం చేశారు. రైతులు పత్రికొమ్మలకు అమ్మవారి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసి పొలాల్లో వేశారు. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు.

అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ మురళి

నరసన్నపేట: మండలంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. మండలంలోని సత్యవరం గ్రామంలో గల సుసరాం వీధిలో సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలు కేటాయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతాక్రమంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నరసన్నపేట మేజరు పంచాయతీ వార్డు సభ్యులు సీర లక్ష్మీనారాయణ, ఇప్పిలి నీలం, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్, అధికార్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గాయిత్రీదేవిగా వారాహి అమ్మవారు



కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగం ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రధాన ఆలయంలో వారాహి అమ్మవారిని గాయిత్రిదేవిగా అలంకరించి ప్రత్యేక, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మంగళహారతులిచ్చారు.

గాయిత్రీదేవిగా నీలమణిదుర్గ



నీలమణి అమ్మవారు

సారవకోట: మండలంలోని అవలింగి నీలమణిదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని మంగళవారం గాయిత్రీ దేవిగా అలంకరించారు. శరన్నావరాత్రులలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు.

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

నరసన్నపేట: దుర్గా నవరాత్రుల సందర్భంగా మండలంలోని మాకివలసలో భవానీ భక్తులు మంగళవారం దుర్గమ్మకు ముర్రాటలు సమర్పించారు. గ్రామానికి చెందిన మహిళలు ముర్రాటులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గమ్మ భక్తి గీతాలతో మాకివలస మార్మోగింది. అనంతరం భవనీలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

బాల్య వివాహాలు అరికట్టాలి



బోరుభద్రలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పాతపట్నం: బాల్య వివాహాలు అరికట్టాలని బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ మండల కోఆర్డినేటర్ జి.జగన్నాథం అన్నారు. మండలంలోని బోరుభద్ర గ్రామంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై గ్రామస్తులకు మంగళవారం అవగాహన కల్పించారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బాల్య వివాహాలు అరికట్టాలని ప్రతిజ్ఞ చేసి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ సవిరిగాన శ్రీదేవి, మహిళా పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊరూరా వైద్య సేవలు

పేద, సామాన్య కుటుంబాలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. మంగళవారం పలు పంచాయతీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: చల్లవానిపేటలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న గ్రామస్తులు



బూర్జ: ఉప్పినివలసలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న నాయకులు, ఐసీడీఎస్ సిబ్బంది



మెళియాపుట్టి: గొడ్డ గ్రామంలో సీమంతం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, చిత్రంలో టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమల్



పాతపట్నం: బడ్డుమర్రిలో సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: మెట్టూరులో కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: దూకులపాడులో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు



నరసన్నపేట: దూకులపాడులో వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులు



సరుబుజ్జిలి: చినకాగితాపల్లిలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు



హిరమండలం: సచివాలయం-2లో జగనన్న సురక్ష కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: ఉప్పినివలసలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది



ఆమదాలవలస రూరల్: చీమలవలసలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

పేదల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



పొందూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: రాష్ట్రంలో పేదవారి ముఖాల్లో చిరునవ్వులు వెలగాలనే సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రాపాకలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడ ఎంతో ఆనందంగా ఉందన్నారు. జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు ప్రతాప్‌కుమార్, పార్టీ నాయకులు బాడాన సునీల్, కొంచాడ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

జలుమూరు: సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం శ్రీముఖలింగం పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేను సర్పంచ్ తమ్మన్నగారి సతీష్, ఎంపీటీసీ సభ్యుడు కరికోల హరిప్రసాద్, స్థానిక నాయకుడు భసవ వెంకట రమణ కోరారు. వంశధార సాగునీటి కాలవలు అభివృద్ధి చేయాలన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ గడపగడపకు నిధులతో ఈ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్థానిక నాయకులు లాడి రమేష్, తవుడు పండా, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, మండల సలహాదారు పైడి వితలరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి ప్రాధాన్యం

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత సంక్షేమ పథకాలు అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం ప్రజలకు అవగాహన కలిగించారు. అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించేలా గ్రామ సచివాలయ వ్యవస్థను అమల్లోకి సీఎం జగన్ తీసుకువచ్చారన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు లోచర్ల మల్లేశ్వరావు, రెడ్డి లక్ష్మణరావు, పొన్నాన ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



జలుమూరు: శ్రీముఖలింగంలో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఎల్.ఎన్.పేట: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధి పనులు ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలన్నారు. జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపించాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులు వాహనాల జీపీఎస్‌ను ట్రాకర్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు పంచాయతీల్లో, విద్యుత్ శాఖకు అందుబాటులో ఉండటం లేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఏఈకి సూచించారు. పలు శాఖల పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పారావు, వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, వ్యవసాయ మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ బగ్గ రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి నిధుల మంజూరు

- స్పీకర్ తమ్మినేని సీతారాం చొరవతో రూ.7.15 కోట్లు మంజూరు



ఇండోర్ స్టేడియం నిర్మాణం జరగనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం

ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.7.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. నిధుల మంజూరుకు స్పీకర్ తమ్మినేని సీతారాం ఎంతో కృషి చేశారు. పట్టణ ప్రాంతంలో స్టేడియం నిర్మాణం జరిగితే క్రీడలకు అనువుగా ఉంటుందని భావించి ఈ విషయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ స్టేడియం నిర్మాణం జరిగితే ఆమదాలవలస క్రీడల హబ్‌గా తయారుకానుంది. వాలీబాల్, సెటిల్, బాల్ బ్యాడ్మింటన్, సెటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌తోపాటు మరికొన్ని క్రీడలకు ఇండోర్ స్టేడియం వేదికగా నిలవనుంది. క్రీడలకు పుట్టినిల్లుగా మారిన ఆమదాలవలస పట్టణంలో ఈ స్టేడియం నిర్మాణం పూర్తయితే మరింత మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని పలువురు భావిస్తున్నారు. స్టేడియం మంజూరు కావడంతో పట్టణ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బూర్జ: టీడీపీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్సీ పీరుకట్ల వ్యాఖ్యలు అర్థరహితమని తోటవాడ గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్, సచివాలయ మండల కమిటీ కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు విమర్శించారు. మంగళవారం తోటవాడ గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. సోమవారం సాయంత్రం బాబుతో నేను కార్యక్రమంలో కూన, పీరుకట్ల చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. పీరుకట్ల.. తోటవాడ పంచాయతీకి సర్పంచ్ నుంచి ఎమ్మెల్సీ వరకు ఆయన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పీరుకట్ల చేసిన ఒక్క అభివృద్ధి పని అయినా చూపించగలరా అని ప్రశ్నించారు. ఒక్క తోటవాడ పంచాయతీకి స్పీకర్ తమ్మినేని సీతారాం ఈ ప్రభుత్వంలో రూ.3 కోట్ల 42 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేయించారన్నారు. రూ.10 కోట్ల 86 లక్షలతో సంక్షేమ ఫలాలు పంచాయతీ ప్రజలకు నేరుగా అందాయన్నారు. పీర్లుకట్ల రాజకీయ జీవితమంతా భూకబ్జాలేనని అన్నారు. స్పీకర్‌ను, వైఎస్సార్‌సీపీ నాయకులను విమర్శించే స్థాయి కూనకు, పీరుకట్లకు లేదన్నారు. గ్రామ సర్పంచ్ సూర ఆనందరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సుధాకర్, గోవిందరావు, జోగినాయుడు, నారాయణమూర్తి, కొత్తకోట నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దేశ నాయకుల త్యాగాలు స్ఫూర్తిదాయకం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

హిరమండలం: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డ్వామా పీడీ చిట్టిరాజు అన్నారు. హిరమండలం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం నిర్వహించిన మేరా మాటీ.. మేరా దేశ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ బి.శైలజ, ఏపీడీ రాధ, ఏపీఓ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు తూలుగు తిరుపతిరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బూర్జలో..

బూర్జ: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు ఆధ్వర్యంలో మంగళవారం మేరా మాటీ.. మేరా దేశ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిజ్ఞ, మట్టి సేకరణ చేసి ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపు రపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, వైస్ ఎంపీపీలు కర్ణం కృష్ణమూర్తినాయుడు, బుడుమూరు సూర్యారావు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణ మూర్తి, తహసీల్దార్ ఎస్. రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలిలో..

సరుబుజ్జిలి: దేశ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎంపీడీఓ వీవీ మురళీ మోహన్‌కుమార్ తెలిపారు. మేరా మాటీ.. మేరా దేశ్‌లో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఉపాధి ఏపీఓ బొత్స పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: మేరా మాటీ.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కలశ యాత్రను ఎంపీడీఓ చంద్రకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక మూడు రోడ్ల కూడలిలో మానవహారం, ర్యాలీ చేపట్టారు. త్యాగధనులను స్మరించుకోవాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, ఏపీఎం లలిత, ఎంఈఓ-2 పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.